క్లుప్తంగా

నేడు ధ్యాన మందిరం నిర్మాణానికి శంకుస్థాపన

పెనమలూరు: పెదపులిపాక గ్రామంలో విశ్వ బంధు తపోవన్ ట్రస్టు ఆశ్రమ ప్రాంగణంలో నూతనంగా సద్గురు ధ్యాన మందిరం నిర్మాణానికి ఆదివారం ఉదయం 10.42 గంటలకు శ్రీ విజయరాజరాజేశ్వరి శ్రీ విద్యాపీఠం వ్యవస్థాపకుడు శ్రీ వాసుదేవానందగిరిస్వామీజీ సద్గురు ధ్యాన మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఉదయం 9 గంటల నుంచి సప్తరుషి పూజ, శ్రీ లలితా సహస్ర నామ సామూహిక పారాయణతో పాటు పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

అత్తింటివారిపై వరకట్నం వేధింపు కేసు

పెనమలూరు: వరకట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురుకు చెందిన కొప్పుల విజయరత్నం కొద్ది సంవత్సరాల క్రితం సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న రాజశేఖర్‌ను వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు. భర్త దురలవాట్లకు బానిసగా మారి అదనపు కట్నం తీసుకురమ్మని భార్యను వేధించసాగాడు. దీనికి తోడు అత్త కొప్పుల బుజ్జి కూడా వేధింపులకు పాల్పడటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనపై పోలీసులు అత్తింటివారిపై కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పెనమలూరు: పెదపులిపాక చిన్నకట్టపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, ఇద్దరు పిల్లలకు గాయాలు అవటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెదపులిపాక గ్రామానికి చెందిన పి.కిరణ్‌కుమార్ నిడమానూరులో ప్రైవేటు కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నారు. అతనికి గంగూరులో బీటెక్ చదువుతున్న కుమార్తె పి.అక్షయ, 9వ తరగతి చదువుతున్న కుమారుడు రాకేష్ ఉన్నారు. కిరణ్‌కుమార్ తన కుమార్తె అక్షయను బైక్ పై ఎక్కించుకుని కాలేజీకి బయలుదేరగా కుమారుడు స్కూల్‌కు వెళ్లటానికి సైకిల్‌పై బయలుదేరాడు. వీరు చిన్నకట్టపై వెళుతున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన వ్యాన్ బైక్, సైకిల్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురికీ గాయాలయ్యాయి. వీరిని విజయవాడలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సకు చేర్చారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

11 నుంచి మండల క్రీడా సమాఖ్య పోటీలు

గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల క్రీడా సమన్వయకర్త ధనియాల నాగరాజు శనివారం తెలిపారు. ఈ నెల 11న అథ్లెటిక్స్‌లో అండర్-14, 17 బాలబాలికలకు పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13న అండర్-14, 17 బాలురకు, 14వ తేదీన అండర్-14, 17 బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, టెన్నికాయిట్, త్రోబాల్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, ఎంపికలను జరపనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన బాలబాలికలు హాజరుకావాల్సిందిగా కోరారు. పోటీల్లో పాల్గొనే వారికి భోజన సదుపాయం కూడా ఉంటుందన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి సర్వే



ఉంగుటూరు: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్వామిత్వ సర్వే ప్రభుత్వం చేపడుతుందని ఎంపీడీవో జీ.శేషగిరిరావు అన్నారు. పలు మండలాలకు సంబంధించిన ట్రైనర్లకు పొణుకుమాడు గ్రామంలో స్వామిత్వ సర్వేపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో ల్యాండ్ పార్సిల్స్ మ్యాపింగ్ చేయడం, అర్హులైన కుటుంబాలకు చట్టపరమైన యాజమాన్య కార్డులు జారీ చేయడం వంటి పథకం లక్ష్యాలను వివరించారు. విజయవాడ డీఎల్‌పీవో బీ శ్రీనివాస్, డీపీఆర్‌సీ స్టాఫ్ అప్పల నరసమ్మ, కార్యదర్శి ప్రసాద్, ఈఓపీఆర్‌డీ బాషా పాల్గొన్నారు.

బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఉద్యోగావకాశాలు



రామవరప్పాడు : అభివృద్ధి చెందుతున్న బ్లాక్ చైన్ టెక్నాలజీతో ఎంఎన్‌సీ కంపెనీలు మంచి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయని ఈ టెక్నాలజీపై విద్యార్థులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సార్కే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఏకాంబరం నాయుడు అన్నారు. విజయవాడరూరల్ మండలం ఎనికేపాడు ఎస్సార్కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో 4వ సంవత్సరం విద్యార్థులకు ఐదు రోజులుగా జరుగుతున్న 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'పై వర్క్ షాపు శనివారంతో ముగిసింది. సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సీఈవో వైవీడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్లాక్‌చైన్ టెక్నాలజీపై చాలా కంపెనీలు ఆధారపడుతున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి ఉత్తమ ప్రాజెక్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కంకిపాడు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మహానేత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఎంపీపీ



నున్నలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఎంపీపీ, జెడ్పీటీసీ



హనుమాన్‌జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న దుట్టా రవిశంకర్, నాయకులు

సంక్షేమ పథకాల మార్గదర్శి వైఎస్సార్

- వైఎస్సార్ బాటలోనే జగనన్న
- ఎంపీ వల్లభనేని బాలశౌరి

పెనమలూరు: సంక్షేమ పథకాల మార్గదర్శి మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన చూపిన బాటలోనే జగనన్న పేదలకు అండగా నిలిచారని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. మహానేత వర్ధంతి సందర్భంగా శనివారం పోరంకి బీజేఆర్ నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎన్నటికీ మరువలేని వ్యక్తి నిత్య స్మరణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాజన్న ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో కంకిపాడు జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, నగర కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, నేతలు రాజులపాటి రామచంద్రరావు, చాంద్ బాషా, మున్నంగి అర్జున్‌రెడ్డి, అద్దేపల్లి చందు, పచ్చిగోళ్ల నాగరాజు, బొర్రా రమణయ్య, నల్లమోతు జీవన్, పాతూరి రవి పాల్గొన్నారు. పోరంకిలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మండల పరిధిలో పలు సేవా కార్యక్రమాలు

కానూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత విగ్రహానికి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యనమలకుదురులో ఎమ్మెల్యే పార్థసారథి మహానేతకు నివాళులర్పించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. సంజీవయ్యనగర్‌లో శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ సీనావత్ చిన్ని, గుమ్మడి విజయ్‌కుమార్, కాకర్ల వెంకటరత్నం, యార్లగడ్డ వీరబాబు, కర్రా ఆదిశేషారావు, అమీర్, పేతురు పాల్గొన్నారు. తాడిగడప సెంటర్‌లో జరిగిన వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొరటాల హనుమంతరావు, నర్రా చంటి, రత్తయ్య బాబు, షేక్ జిన్నా, ఖాదర్‌బాషా, పాల్గొన్నారు.పెనమలూరులో సర్పంచి లింగాల భాస్కరరావు ఆధ్వర్యంలో మహానేత వర్ధంతి నిర్వహించారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

కంకిపాడు: చిరస్మరణీయుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. గోసాలలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగెపు శ్రీనివాసరావు, పీర్ అహ్మద్, షమిలి, గుమ్మడి శ్రీనివాసరావు, ఆసిఫ్, ఎండి దాదా, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహానేతా...మనసా స్మరామి

కంకిపాడు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కంకిపాడులో వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ వర్ధంతి జరిపారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, వైస్ ఎంపీపీలు కలపాల ప్రకాష్, దూళిపూడి కృష్ణకిషోర్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నెప్పల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొణతం గిరిధర్, బత్తుల కామేశ్వరరావు, రాయసం వెంకటరమణ, గుజ్జుల కోటేశ్వరరావు, కొణతం గిరిబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కోలవెన్ను మండపాల సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ (బుడ్డి) పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గోసాలలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ

మంతెనలో వైఎస్సార్ వర్ధంతి

కంకిపాడు: మండలంలోని మంతెన గ్రామంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి వెంకట రమణ, పీఏసీఎస్ చైర్మన్ పటాకుల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రాజులపాటి శివబ్రహ్మేశ్వరరావు, వీరంకి శ్రీనివాసరావు, వి.పాప తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో...

విజయవాడరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. నున్న వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో చెరువు సెంటర్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తూర్పు రామాలయం సెంటర్లో రెండు వేల మందికి అన్నదానం చేశారు. గ్రామ సర్పంచి కాటూరి సరళ శ్రీనివాస్, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రత్తిపాటి రవీంద్ర, సొసైటీ మాజీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కాటూరి శ్రీనివాసరావు, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిన శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణప్రసాద్, మాజీ ఉప సర్పంచి శివరామిరెడ్డి పాల్గొన్నారు. పాతపాడులో మండల పార్టీ కన్వీనర్ దేవగిరి ఓంకార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సీతారామపురం గ్రామంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎస్సీ కాలనీలో కలపాల అబ్రహం ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పి.నైనవరం గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరావు, గ్రామ సర్పంచి బట్టా సోమయ్య సంయుక్త ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. అంబాపురం గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ తోడేటి రూబేన్, తోడేటి బెంజిమెన్ పాల్గొన్నారు.

గన్నవరం రూరల్ : జక్కులనెక్కలంలో సర్పంచ్ మాకుల చిరంజీవి, చిన అవుటపల్లిలో మాజీ సర్పంచ్ కోట వినయ్‌కుమార్, తెంపల్లిలో సర్పంచ్ కొలుసు శిరీష, సావరగూడెంలో కారుమంచి మహేష్, ముస్తాబాదలో మేచినేనిబాబు, బొమ్మారెడ్డి వెంకట నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జి.భాగ్యరాజ్, షేక్ మున్ని, కూరేటి శ్రీకాంత్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలకు నివాళులర్పించారు. ముస్తాబాదలో రైతులు ట్రాక్టర్లతో గ్రామంలో ఊరేగింపు జరిపారు. రామచంద్రాపురంలో గ్రామ కన్వీనర్ సర్నాల రాంబాబు, బండి వెంకటేశ్వరరావు, కూరేటి కోటేశ్వరరావు, తిరుపతిరావు తదితరులు నివాళులర్పించి అన్నదానం చేశారు. కొత్తగూడెంలో సర్పంచ్ తూంపాటి రాంబాబు, గోపవరపుగూడెంలో సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు హనుమాన్ జంక్షన్‌లో శనివారం నిర్వహించారు. విజయవాడరోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ యువజన నాయకుడు దుట్టా రవిశంకర్‌తో పాటుగా పలువురు నాయకులు నివాళి అర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, బాపులపాడు, బొమ్ములూరు, శేరి నరసన్నపాలెం సర్పంచులు సరిపల్లి కమలాభాయి, అడపా అంజిబాబు, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తూము రాధా కృష్ణామూర్తి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జక్కా చంద్రశేఖర్, పార్టీ నాయకులు యనమదల సాంబశివరావు, వేగిరెడ్డి బాలాజీ, కర్రా ప్రసాద్ పాల్, కడవకొల్లు నాగరాజు, అన్నం సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక విజయవాడరోడ్డులోని శర్మాస్ అపార్టుమెంట్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ మండల కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పలువురు నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఆవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నాగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, పీఏసీఎస్ చైర్మన్ దయాల విజయనాయుడు, నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ వద్ద..

స్థానిక విజయవాడరోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్‌మూర్తి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నాగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, పీఏసీఎస్ చైర్మన్ దయాల విజయనాయుడు పాల్గొన్నారు. బాపులపాడు మండలం పెరికీడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వెలగపల్లి ప్రదీప్, వైస్ ఎంపీపీ పండు రాణి, సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్, నక్కా బాబు పాల్గొన్నారు.

గన్నవరం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతిని శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంపీపీ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని ఘనంగా నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్ష, కన్వీనర్లు పడమట సురేష్, నీలం ప్రవీణ్‌కుమార్, ముస్తాబాద పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మేచినేని బాబు, సచివాలయాల కన్వీనర్ కైలే శివకుమార్, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి ఎంపీపీ అనగాని రవి, ఎంపీడీవో సత్యకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సూపరింటెండెంట్ ప్రసాద్, సీడీపీవో పి.వెంకటలక్ష్మి, హౌసింగ్ ఏఈ సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- గన్నవరం శివారు మర్లపాలెంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద పార్టీ మండల ఉపాధ్యక్షుడు సర్నాల ఆంజనేయులు, పార్టీ నాయకులు రాపర్ల మధుసూదనరావు, కంభంపాటి సుభాష్ చంద్రబోస్ పుష్పాంజలి ఘటించారు.
- కేసరపల్లిలోని అంబేడ్కర్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచి చేబ్రోలు లక్ష్మీమానిక, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు ఆంజనేయవరప్రసాద్, బాబూజగ్జీవన్‌రామ్‌నగర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి సర్పంచి, పార్టీ నేతలు జంపాన బుజ్జి, కొడాలి అమ్మతయ్య, పలువురు యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- అజ్జంపూడిలోని మహానేత విగ్రహానికి సర్పంచి కంచర్ల చిన్నా, పలువురు పార్టీ నేతలు పూలమాలలు వేశారు.

ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు శనివారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు. తేలప్రోలులో మండల జేసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణరెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. తేలప్రోలు సెంటర్లోని వైఎస్సార్ విగ్రహం వద్ద విశ్వనాథపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మానికొండలో గోగినేని వెంకటేశ్వరరావు, వెల్దిపాడులో సర్పంచ్ లాం నాగేశ్వరరావు, ఉంగుటూరులో సర్పంచ్ కాటూరి వరప్రసాదు, తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్లు వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వింత శ్రీనివాసరెడ్డి, తియ్యగూర రామిరెడ్డి పాల్గొన్నారు.

రామవరప్పాడు : విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లో శనివారం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఎనికేపాడులో గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ కాకర్ల సువర్ణరాజు, సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, కోనేరు సుబ్బారావు నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు బిర్యానీ పంపిణీ చేశారు. ప్రసాదంపాడు సొసైటీ బ్యాంకు సెంటర్‌లో వైఎస్ చిత్రపటానికి నాయకులు, అభిమానులు నివాళులర్పించారు. అనంతరం బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, సొసైటీ బ్యాంకు చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దూరు రత్నం తదితరులు పాల్గొన్నారు. నిడమానూరు, రామవరప్పాడు గ్రామాల్లో వర్ధంతి నిర్వహించారు. నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు , రామవరప్పాడు వైఎస్సార్ సీపీ కన్వీనర్ సమ్మెట సాంబశివ రావు, వార్డు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో మహానేతకు ఘన నివాళి



ఉయ్యూరు బస్టాండు సెంటరులో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

ఉయ్యూరు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఉయ్యూరు పట్టణంలోనూ, మండలంలోని 11 గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి అభిమాన నేతకు ఘన నివాళులర్పించారు. ఉయ్యూరు బస్టాండు సెంటరు, ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహాల వద్ద వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు తెనాలి పద్మావతి, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సద్దాం, నాయకులు షేక్ అబుకలాం, వెంట్రప్రగడ బాబ్జీ, సలీం బేగ్, అహ్మద్ ఖాన్, ఊర నాగిన్, నిడుమోలు పూర్ణ, దిరిశం జ్యోతిర్మయి, బిస్మిల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. ముదునూరులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దాసే రవి, సర్పంచ్ మొవ్వా వెంకట నాగలక్ష్మి, కలవపాములలో ఎంపీపీ చీలి కల్పన, సర్పంచ్ పానుగుమాటి బాలస్వామి, పెద ఓగిరాలలో సర్పంచ్ త్రిపురం లక్ష్మి, ఎంపీటీసీ గుంటక నాగిరెడ్డి, బోళ్లపాడులో సర్పంచ్ తుమ్మూరు సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ తుమ్మూరు గంగారత్నం, కాటూరు, గండిగుంట, ఆకునూరు, చిన ఓగిరాల, సాయిపురం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

మంతెనలో పేదలకు కూరగాయల పంపిణీ



మంతెనలో కూరగాయలు పంపిణీ చేస్తున్న కొండవీటి వెంకట సుబ్బారావు

కంకిపాడు: మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మంతెన గ్రామంలో బోసు బొమ్మ సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండవీటి వెంకట సుబ్బారావు పేదలకు కూరగాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్డమాటి సునీల్, వీరంకి కోటేశ్వరరావు, ఉప్పలూరు శివ నాగమల్లేశ్వరరావు, య.శ్రీను, పందు, వేమూరి విజయ్, అమ్మనబోయిన అవినాస్, మాదు గోపయ్య, కోటా రాజా, కొండేటి శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



హనుమాన్‌జంక్షన్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నివాళులర్పిస్తున్న నక్కా గాంధీ తదితరులు



ఎనికేపాడులో బిర్యానీ వడ్డిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడిగడపలో శరవేగంగా అభివృద్ధి పనులు

- రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధి కానూరులో రూ.1.63 కోట్లతో అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పూర్తయిన రామాలయం రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పెనమలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు పేదలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.1590 కోట్ల నగదు ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ఇక అభివృద్ధి పనులు కూడా రాజీలేకుండా ప్రాధాన్యతాక్రమంలో చేస్తున్నామని చెప్పారు.

కానూరులో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు

కానూరు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. కానూరులో ఇప్పటికే దాదాపు రూ.5కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. తాజాగా రూ.37 లక్షలతో పంటకాలవ సెంట్రల్ లైటింగ్, రూ.23 లక్షలతో నిర్మాణం చేసిన రామాలయం సీసీ రోడ్డు పూర్తి చేశామన్నారు. రూ.50 లక్షలతో సనత్‌నగర్ తూర్పుబజార్ డ్రైనేజీ నిర్మాణం, రూ.36 లక్షలతో పెద్ద మసీదు వద్ద సీసీ రోడ్డు, రేకుల మసీదు వద్ద రూ.17 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.ప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నేతలు చాంద్‌బాషా, ఖాదర్, పఠాన్‌అహ్మద్, రెహమాన్, సిద్దిఖ్, లతీఫ్, వేమూరి బాలకృష్ణ, అంగిరేకుల సీతారామయ్య, దారం ప్రసాద్, చినబాబు, మణికంఠ పాల్గొన్నారు.



కానూరులో రామాలయం వద్ద రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

నష్టపరిహారం చెల్లించి విద్యుత్ లైన్లు నిర్మించండి

పాతపాడు(విజయవాడరూరల్): రైతులకు ముందుగా నష్టపరిహారం చెల్లించి హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఎత్తు పెంచుకొనే పనులు చేపట్టాలని నున్న, విలేజికండ్రిక, పాతపాడు గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేశారు. నేషనల్ హైవే ఇటీవల నిర్మించిన ఆరు లైన్ల జాతీయ రహదారి వెంబడి విద్యుత్ లైన్లు 90 డిగ్రీలు ఉండేవిధంగా నిర్మాణం పనులు శనివారం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు తమకు ముందుగా నోటీసులు ఇవ్వకుండా తమ పొలాల్లో విద్యుత్ లైన్ల నిర్మాణాల పనులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించి, అడ్డుకున్నారు. కోర్టు స్టే ఇచ్చిన పొలాల్లో కూడా పనులు చేయడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో అధికారులకు, రైతులకు మధ్య వివాదం నెలకొనడంతో నున్న సీఐ కె.శ్రీనివాసరావు సిబ్బంది రైతులను సముదాయించి శాంతింపజేశారు. నేషనల్ హైవే పీడీ నారాయణరెడ్డి మాట్లాడుతూ కోర్టు స్టే ఉన్న పొలాల్లో పనులు నిర్వహించబోమని, మిగిలిన పొలాల్లో కలెక్టర్ ఆదేశాలతో ముందుకు వెడుతున్నట్టు తెలిపారు. నష్టపరిహారం చెల్లించాలని రైతులు అడగ్గా మార్కెట్ విలువపై 10 శాతం అదనంగా పరిహారం చెల్లిస్తామన్నారు. అర్బన్ ఏరియాలో వున్న పొలాలకు 100 శాతం నష్టపరిహారం చెల్లించాలని కండ్రిక సొసైటీ చైర్మన్, కండ్రిక రైతులు కోరగా ప్రభుత్వంతో సంప్రదించుకోవాలని పీడీ చెప్పారు. రైతులు బొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, భీమిరెడ్డి శివరామిరెడ్డి, భీమిరెడ్డి సాంబిరెడ్డి, అవుతు సాంబిరెడ్డి, దేవిరెడ్డి బసివిరెడ్డి, కొల్లి దశరథరామిరెడ్డి, దేవిరెడ్డి హరిబాబు పాల్గొన్నారు.



కోర్టు స్టేఆర్డరు చూపిస్తున్న రైతులు

జయసూర్యకు ఎమ్మెల్యే ఘన నివాళి

పెనమలూరు: ఫిలిప్పీన్స్‌లో రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన మెడిసిన్ చదువుతున్న యనమలకుదురుకు చెందిన అయోధ్య జయసూర్యకు పెనమలూరు శాసనసభ్యుడు కొలుసు పార్థసారథి నివాళులర్పించారు. ఫిలిప్పీన్స్‌లో మెడిసిన్ ఫైనల్ ఇయర్ చదువుతున్న జయసూర్య గత నెల 20వ తేదీన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. జయసూర్య మృతదేహాన్ని ఫిలిప్పీన్స్ నుంచి యనమలకుదురుకు శుక్రవారం తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే పార్థసారథి శనివారం జయసూర్య మృతదేహానికి నివాళులర్పించారు. జయసూర్య తల్లిదండ్రులు డాక్టర్ అయోధ్య సత్యనారాయణ దంపతులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం గ్రామంలో జయసూర్య అంతిమయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోసాలలో యువతి అదృశ్యం

పెనమలూరు: గోసాల గ్రామంలో యువతి అదృశ్యం అవటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోసాల వైకుంఠపురానికి చెందిన దంపతుల కుమార్తె (19) గత నెల 25వ తేదీన తల్లిదండ్రులు ఊళ్లో లేని సమయంలో ఇంటి నుంచి అదృశ్యమయింది. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ చేసింది. ఆమె కోసం బంధువుల ఇళ్లల్లో, పలు ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు వెతకగా ఆమె జాడ తెలియలేదు. దీంతో యువతి తల్లి తండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.